ప్రమోషన్లు పొందిన పోలీసు అధికారులతో రామగుండం సీపీ

ప్రమోషన్లతో బాధ్యత పెరుగుతుంది

ఫర్టిలైజర్‌సిటీ, జూలై 22: ప్రమోషన్లతో మరింత బాధ్యత పెరుగుతుందని రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎస్ఐలుగా ఏడుగురు, ఏఎస్ఐలుగా ఆరుగురు, హెడ్‌కానిస్టేబుళ్లుగా 16 మంది ఉద్యోగోన్నతి పొందారు. సోమవారం సీపీ కమిషనరేట్ కార్యాలయంలో వారికి ఉద్యోగోన్నతి చిహ్నాలను అలంకరించారు. పోలీసు శాఖలో ప్రమోషన్లతో స్థాయి పెరుగుతుందన్నారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణతో పోలీసు శాఖపై నమ్మకం, గౌరవాన్ని పెంచేలా ఉండాలన్నారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్రరావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ అవోక్‌కుమార్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, మధు, సూపరింటెండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్, మనోజ్‌కుమార్, సంధ్య, సీసీ గౌస్, రామగుండం పోలీసు కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం ఉన్నారు.

పాఠశాలల్లో శిక్షా సప్తాహ్

పెద్దపల్లి కమాన్, జూలై 22 : నూతన విద్యా విధానం 2020 (ఎన్ఈపీ-2020) అమలులోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 22 (సోమవారం) నుంచి 29 దాకా శిక్షా సప్తాహ్ (విద్యా వారోత్సవాలు)ను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నట్లు డీఈవో మాధవి తెలిపారు. వారం పాటు ప్రతిరోజు ఒక ఇతివృత్తంతో పాఠశాల సాధారణ బోధనకు ఆటంకం కలుకుండా వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి రోజు బోధన సామగ్రి ప్రదర్శన (టీఎన్ఎం డే), పాఠశాలలో బోధనకు సంబంధించిన సామగ్రిని విద్యార్థుల సహాయంతో తయారు చేయించి వాటిపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శించడం, అలాగే నీటి వినియోగం ఒకరికి ఒకరికి సహాయం చేసుకోవడం ఎలా అనే అంశంపై చర్చించారు.

24న సేవా కార్యక్రమాలు

గోదావరిఖని, జూలై 22: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఈ నెల 24న గోదావరిఖనిలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్ల ఆ పార్టీ నాయకులు నూతి తిరుపతి, బొడ్డు రవీందర్, మెతుకు దేవరాజ్, చిలుకపల్లి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. కేటీఆర్ జన్మదినం సందర్భంగా పట్టణ కమిటీతో పాటు రెండు మండలాలకు సంబంధించిన నాయకులు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు అన్నదానాలు, రోగులకు పండ్ల పంపిణీ, గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక్కడ నాయకులు చల్ల గురుగుల మొగిళి, జక్కుల తిరుపతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, చల్లా రవీందర్‌రెడ్డి, నర్సింగ్, శంకర్‌గౌడ్ ఉన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

పెద్దపల్లి, జూలై 22: ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు జీవీ శ్యామ్‌ప్రసాద్ లాల్, అరుణశ్రీతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం

సమీకృత కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రారంభించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలకు అర్హులు ఎవరైనా ఉంటే గతంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న రశీదుతో ప్రజా పాలన సేవా కేంద్రం ద్వారా తమ దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు.

ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

'టాస్క్' పనులు ఐదు రోజుల్లో పూర్తి చేయాలి

టాస్క్ భవనం ఆధునీకరణ పనులు చివరి దశకు చేరుకున్నాయని, పెండింగ్ పనులను ఐదు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని టాస్క్ భవనం ఆధునీకరణ పనులను తనిఖీ చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తర్వాత మంత్రి టాస్క్ భవనాన్ని ప్రారంభిస్తాని చెప్పారు. అవసరమైన ఫర్నిచర్ సిద్ధం చేయాలని టాస్క్ మేనేజర్‌కు సూచించారు. అనంతరం పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై అధికారులకు సూచనలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, పీఆర్ డీఈఈ శంకరయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దేశ భక్తిని పెంపొందించడానికే ఫ్లాగ్ అడాప్షన్ డే

పెద్దపల్లి: నేషనల్ ఫ్లాగ్ అడాప్షన్ డే ర్యాలీలో పాల్గొన్న లయన్స్ క్లబ్ సభ్యులు

పెద్దపల్లి, జూలై22: దేశ భక్తిని పెంపొందించడానికి లయన్స్‌క్లబ్ నేషనల్ ఫ్లాగ్ అడాప్షన్ డే నిర్వహించడం అభినందనీయమని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. పెద్దపల్లిలో లయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో సోమవారం నేషనల్ ఫ్లాగ్ అడాప్షన్ డే (జాతీయ పతాక ఆమోదించిన దినోత్సవం) ర్యాలీ తీశారు. ఐటీఐ గ్రౌండ్ నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు జాతీయ జెండాలతో ర్యాలీ తీశారు. ర్యాలీలో ఎన్‌వీ రావు, భద్రేశం, టీవీ రావు, విజయ,అశోక్ కుమార్, వేల్పూరి సంపత్ రావు, బండ బాబు రావు, బాలకిషన్ జకోటియా, బెల్లంకొండ జయపాల్ రెడ్డి, కావేటి రాజగోపాల్, సాదుల వెంకటేశ్వర్లు, వేల్పుల రమేశ్, భాస్కర్ రావు, మంజులత, కొమ్ము కరుణాకర్, గుంటి కుమారస్వామి, రాజయ్య తదిదరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్, జూలై 22: లయన్స్ క్లబ్,ఐపీఎస్ పాఠశాల ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లో జాతీయ పతాక ఆమోద దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. జిల్లా మొదటి ఉప గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాములు, సీఐ సుబ్బారెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.100 మీటర్ల భారీ జాతీయ జెండాతో ర్యాలీ తీశారు. క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జీఎల్‌టీ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా కో ఆర్డినేటర్లు వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, సభ్యులు పిట్టల వెంకటేశం, పూసాల సాంబమూర్తి,గజబీంకర్ జగన్, నాగమల్ల ప్రశాంత్, చకిలం వెంకటేశ్వర్లు, ఎస్సై శ్రవణ్ కుమార్, ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్ మాటేటి కృష్ణప్రియ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు సాయం

మంథని, జూలై 22: ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఇల్లు కూలి గూడు కోల్పోయిన కుటుంబానికి బోయినపేటకు చెందిన పోతరవేన క్రాంతి దాతల ద్వారా విరాళాలు సేకరించారు. మంథని పరిధిలోని బోయినిపేట(తెనుగుగూడెం)కు చెందిన కుంట సమ్మక్క, సందీప అనే అక్కాచెల్లెళ్లకు రూ.40 వేలు సాయం అందజేశారు. గూడు కోల్పోయి తల్లి దండ్రులు లేని ఇద్దరు ఆడబిడ్డలకు దాతలు ముందుకు వచ్చి సాయం చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు.

వన మహోత్సవం

కమాన్‌పూర్, జూలై 22: వన మహోత్సవంలో భాగంగా మండల కేంద్రంలోని పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారికి ఇరువైపుల సోమవారం మొక్కలు నాటారు. ఇన్‌చార్జి ఎంపీడీవో శేషయ్య, ఏపీవో లావణ్యాలు పరిశీలించారు. ఫీల్డ్ అసిస్టెంట్ మల్యాల కుమార్‌తోపాటు పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మంథని రూరల్, జూలై 22: వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా భట్టుపల్లిలోని చెరువుకట్ట రహదారి వెంట అవెన్యూ ప్లాంటేషన్ నిర్వహించారు. తహసీల్దార్ రాజయ్య సూచనల మేరకు ఎక్సైజ్ అధికారులు తాటి, ఈత మొక్కలు నాటించారు. పోగుల సదానందం, తెలుసూరి కుమార్, ఎక్సైజ్ సీఐ రాజ్ కుమార్, ఎస్ఐ సాయికుమార్, గ్రామస్తులు ఉన్నారు

ఓసీపీ-2 ప్రమాద బాధ్యులపై చర్యలేవి..?

రామగిరి, జూలై 22: ఓసీపీ-2లో ప్రమాదం జరిగి ఇద్దరు కార్మికుల మృతికి బాధ్యులైన అధికారులపై ఇప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ప్రశ్నించారు. ఆర్జీ-3 ఓసీపీ-2లో సోమవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణిలో ఒకే కుటుంబం, ఒకే గమ్యం అనేది కేవలం గోడ మీద రాతలకే పరిమితమైందని, ఓసీపీ-2లో జరిగిన సంఘటనతో అధికారులు వేరు, కార్మికులు వేరు అనేది అర్థమైందన్నారు. ప్రమాదానికి రెండు రోజుల ముందే అదే దారి నుంచి వెళ్తున్న జీఎం, ప్రాజెక్టు అధికారి, మేనేజర్ గమనించకపోగా, పైపులీకేజీ పనుల్లో ఇరుకైన గుంత తవ్వి అందులో పని చేయించడం వల్లనే ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. పని స్థలాల్లో రక్షణ చర్యలపై పూర్తిగా చేతులెత్తేశారన్నారు. కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి ఉద్యమాలు చేపడుతామన్నారు. నాగెల్లి సాంబయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి, నాయకులు దేవ శ్రీనివాస్, పాశం శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత రావు, బొడ్డు వినయ్ కుమార్, గండి శ్రీను, దాసరి మల్లేశ్, రమేశ్, సదానందం, రవి శంకర్, రాజశేఖర్, చంద్రశేఖర్, గణేశ్, సురేశ్, సతీశ్ పాల్గొన్నారు.

బల్దియాలో ఉద్యోగుల బదిలీలు

కోల్‌సిటీ, జూలై 22: రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో దీర్ఘ కాలంగా పని చేస్తున్న పలువురు ఉద్యోగులను బదిలీ చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ షాహిద్ మసూద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సీనియర్ అసిస్టెంట్ ఎస్.నాగరాజును మంచిర్యాల మున్సిపాలిటీకి, సహాయకురాలు సుశీలను పెద్దపల్లి మున్సిపాలిటీకి, ఓదెలు (డ్రైవర్)ను పెద్దపల్లికి, జూనియర్ అసిస్టెంట్ ఎం.శ్రీనివాస్‌ను పెద్దపల్లికి, తిరుపతి రెడ్డిని పెద్దపల్లికి, బిల్ కలెక్టర్ సుదర్శన్‌ను పెద్దపల్లికి, ప్రవీణ్‌కుమార్‌ను పెద్దపల్లికి బదిలీ చేశారు. డిప్యూటేషన్‌పై రామగుండంలో హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న మసాడి వైకుంఠంను బెల్లంపల్లి మున్సిపాలిటీకి, సుల్తానాబాద్ జూనియర్ అసిస్టెంట్ సాగర్‌ను రామగుండం కార్పొరేషన్‌కు, మంథని బిల్ కలెక్టర్‌రాజును రామగుండంకు, మంచిర్యాల మున్సిపాలిటీలో హెల్త్ అసిస్టెంట్‌గా ఉన్న సునీల్ కుమార్‌ను రామగుండం కార్పొరేషన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

విధుల్లో చేరిన పంచాయతీ కార్యదర్శులు

కమాన్‌పూర్, జూలై 22: మండలంలో తొమ్మిది పంచాయతీలు ఉండగా కమాన్‌పూర్ జీపీలో కార్యదర్శి పోస్టు ఖాళీగా ఉంది. మిగతా 8 జీపీల కార్యదర్శులను ఇటీవల కలెక్టర్ బదిలీ చేసి వారి స్థానాల్లో కొత్తవారిని నియమించారు. నూతన కార్యదర్శులు ఆయా స్థానాల్లో సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

జూలపల్లిలో..

జూలపల్లి, జూలై 22 : మండలంలోని 13 పంచాయతీల్లో నూతన కార్యదర్శులు విధుల్లో చేరినట్లు ఎంపీడీవో పద్మజ వెల్లడించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన కార్యదర్శులతో సమావేశమయ్యారు.

జీపీ కార్యదర్శులలో సమావేశం

పెద్దపల్లి రూరల్, జూలై 22: ఇటీవల ఉద్యోగ బదిలీల్లో భాగంగా పెద్దపల్లి మండలం నుంచి వెళ్లిన, ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చిన పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో గున్నాల శ్రీనివాస్‌గౌడ్ మండల పరిషత్ కార్యాలలో కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఎంపీవో సుదర్శన్, ఈజీఎస్ ఏపీవో రమేశ్ బాబు తదితరులున్నారు.

గంజాయి రవాణాపై ఉక్కుపాదం

పెద్దపల్లి టౌన్, జూలై 22: పెద్దపల్లి సబ్-డివిజన్ పరిధిలో గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపనున్నట్లు పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ హెచ్చరించారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్, బస్టాండ్ పరిసరాలను నార్కోటిక్ స్నిపర్ డాగ్ స్కాడ్ బృందంతో ఏసీపీ సోమవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. గంజాయి రవాణా నియంత్రణకు రైల్వే, బస్ స్టేషన్లు, కార్గో, ట్రాన్స్‌పోర్టు కార్యాలయాల్లో నార్కోటిక్ స్నిపర్ డాగ్ స్కాడ్ బృందం సహకారంతో తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తనిఖీల్లో సీఐ కృష్ణ, ఎస్ఐలు లక్ష్మణరావు, మల్లేశ్, స్పెషల్ పార్టీ, నార్కోటిక్ డాగ్ స్కాడ్ బృందం పోలీసులు పాల్గొన్నారు.

డీఎస్సీకి 505 మంది హాజరు

పెద్దపల్లి కమాన్, జూలై 22 : ఉపాధ్యాయ నియామకాల కోసం జిల్లాలో నిర్వహిస్తున్న డీఎస్సీ-2024 పరీక్షకు సోమవారం 505 మంది అభ్యర్థులు హాజరైనట్లు డీఈవో డీ మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాల్లో 550 మంది అభ్యర్థులకు గాను 505 మంది హాజరైనట్లు పేర్కొన్నారు .

క్రీడాకారిణికి అభినందన

పెద్దపల్లి కమాన్, జూలై 22 : జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్న పెద్దపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ముక్కెర సమితను డీఈవో డీ మాధవి సోమవారం స్థానిక పాఠశాలలో అభినందించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ ఇన్‌చార్జి హెచ్ఎం సురేంద్రప్రసాద్ ఉన్నారు.

న్యాయ చట్టాలు, ఆరోగ్యంపై అవగాహన

జ్యోతినగర్, జూలై 22: స్పందన శ్రీ మైత్రిశ్రీ పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకురాలు కే శారద ఆధ్వర్యంలో సోమవారం ఎన్టీపీసీలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో న్యాయవాదుల సమక్షంలో మహిళలకు న్యాయచట్టాలు, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. జిల్లా ఉప వైద్యారోగ్య అధికారి డాక్టర్ అన్నప్రసన్న, సీనియర్ న్యాయవాది కిషన్‌రావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం షీ టీమ్ బృందం చేపడుతున్న చర్యలను ఎన్టీపీసీ పోలీసులు, షీటీమ్ సభ్యులు వివరించారు. ఇక్కడ న్యాయవాదులు ప్రదీప్, విక్రమ్‌సింగ్, సాగర్, ఏఎస్ఐ సయ్యద్ రహిమ్, శ్రీరామ్, శ్రీనివాస్, షీటీమ్ అధికారులు స్నేహలత, సురేశ్, ఎన్జీవో సిబ్బంది ఎస్‌కే రహమత్, ఈర్ల ప్రేమ్‌కుమార్, రాజేందర్, షైనాజ్, ప్రోగ్రాం ఆఫీసర్స్ సురేశ్, రాజు ఉన్నారు.

అనారోగ్యం తాళ లేక ఆత్మహత్య

ముత్తారం, జులై 22: మచ్చుపేటకు చెందిన కానిగంటి శంకరయ్య (52) వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలిలి ఉన్నాయి. శంకరయ్య ఏడేళ్లుగా కడుపు వొప్పితో బాధపడుతున్నాడు. సోమవారం కడుపు వొప్పి విపరీతంగా రావడంతో బహుళ గుట్ట వద్ద గల తన వ్యవసాయ భూమిలో పురుగుల మందు తాగాడు. అనంతరం భార్య కొమురమ్మకు తెలుపగా ఘటనా స్థలానికి వెళ్లి పెద్దపల్లిలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. శంకరయ్యకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ సీహెచ్ మధునయ్య తెలిపారు.

మహిళ నిజాయితీ

రామగిరి, జూలై 22: కల్వచర్లకు చెందిన వీర్ల విజయ తన నిజాయితీ చాటుకుంది. అదే గ్రామానికి చెందిన చెల్పూరి రాజ మౌళి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా జేబులో నుంచి దాదాపు రూ.80వేల విలువైన సెల్‌ఫోన్ పడిపోయింది. ఆ సెల్‌ఫోన్ విజయకు దొరకగా, నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి రామగిరి ఎస్.ఐకి అప్పగించింది. సెల్‌ఫోన్ రాజమౌళిదిగా గుర్తించి ఆయన్ను ఠాణాకు పిలిపించి అప్పగించారు. ఆమను ఎస్సై, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి అభినందించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎలిగేడు, జూలై 22 : మండల కేంద్రంలో రూ. 25 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో ఓపెన్ షెడ్ టూ జనరల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే సీహెచ్ విజయ రమణారావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మండల కేంద్రంలో ప్రజల అవసరాల నిమిత్తం ఓపెన్ షెడ్‌తో పాటు కమ్యూనిటీ భవనంలో గ్రామ ప్రజలు, నిరుపేదలు వివాహాది శుభాకార్యాలకు వినియోగించుకునే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓబీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

కాల్వశ్రీరాంపూర్, జూలై22: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రకటించిన ఓబీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, నాయకులు దాసరి కృష్ణ, అనిల్, అజయ్, కిరణ్, నాగరాజు, తిరుపతి, పోగుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

జూలపల్లి, జూలై 22 : బీసీ డిక్లరేషన్ హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు తహసీల్దార్ బషీరొద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. పార్టీ మండలాధ్యక్షుడు కొప్పుల మహేశ్, ఓబీసీ మోర్చా మండలాధ్యక్షుడు సంగెం వేణు, నాయకులు భూసారపు రవీందర్‌గౌడ్, కోడూరి రాజేశ్వర్, మంద మల్లేశం, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, జూలై 22: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఓబీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. పెద్దపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు రాజ్‌గోపాల్, నాయకులు రాజం మహంత కృష్ణయాదవ్, తంగెడ రాజేశ్వర్‌రావు, పోల్సాని సంపత్‌రావు, జీవన్‌ప్రకాశ్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీకాంత్, వేల్పుల రమేశ్, సోడాబాబు, గాండ్ల రాజేశం, కుక్క వంశీ, పిట్టవినయ్, సతీశ్, ఉమేశ్ పాల్గొన్నారు.

జిల్లా వాసిని సన్మానించిన మంత్రి

సుల్తానాబాద్ రూరల్,జూలై 22: శ్రీ వైష్ణవ సంఘం రజతోత్సవాల్లో కనుకుల గ్రామానికి చెందిన సంఘం జిల్లా అధ్యక్షుడు కాండూరి వాసును మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సన్మానించారు. సంఘంలో చురుగ్గా వ్యవహరిస్తున్నందుకు వాసును సత్కరించారు. కార్యకక్రమంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మాజీ ఐఏఎస్ కేవీ రమణాచారిలు, సంఘం నాయకులు ఉన్నారు.

ఆలయ ఫౌండేషన్ ఉచిత కంటి శస్త్రచికిత్స

పాలకుర్తి, జూలై22: మండలంలోని పలు గ్రామాల వృద్ధులకు ఆలయ ఫౌండేషన్ కంటి వైద్యశాలలో ఉచితంగా నేత్ర వైద్య పరీక్షలు చేశారు. 49 మందిని కంటి ఆపరేషన్ల కోసం హైదరాబాద్‌లోని శంకరవిజన్ సెంటర్‌కు పంపించారు. కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వహకుడు పరికిపండ్ల రాము, సభ్యులు కీర్తినాగార్జున, కన్నం వెంకటేశ్, రమేశ్, భార్గవ్ పాల్గొన్నారు.

పరామర్శ

పెద్దపల్లి రూరల్, జూలై 22: బీఆర్ఎస్ నాయకుడు పెద్దపల్లి మాజీ ఎంపీపీ బండారి స్రవంతి భర్త శ్రీనివాస్ గౌడ్ తండ్రి చంద్రయ్య మూడు రోజుల క్రితం చనిపోయాడు. బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సోమవారం పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకుడు నలిగేటి కొమురయ్య యాదవ్ ఉన్నారు.

సింగరేణి నిధుల మళ్లింపుపై నిరసన

యైటింక్లయిన్‌కాలనీ జూలై 22: సివిల్స్ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్‌గాంధీ అభయహస్తం పేరుతో సాయాన్ని సింగరేణి సంస్థ నిధుల నుంచి ఇవ్వడంపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సోమవారం ఓసీపీ-3 ప్రాజెక్టులో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కే. రాజరత్నం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వగానే సింగరేణి యాజమాన్యం ఒప్పుకోవడం అన్యాయమన్నారు. సంస్థ ఆర్జించిన లాభాలను కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి ఖర్చు చేయాలే తప్ప ఇతర సంస్థలకు దారి మళ్లించడం పద్ధతి కాదన్నారు. ఎజ్జ రాజయ్య, మహేందర్, అన్నా రావు, పోచన్న, నల్ల మధు, రవీందర్, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, ఇమ్రాన్‌పాషా. రాయమల్లు, తిరుపతిరెడ్డి, రాయలింగు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

బోనాల వేడుకల్లో అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు

అల్ఫోర్స్‌లో బోనాల వేడుకలు

సుల్తానాబాద్, జూలై 22: సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాలలో సోమవారం బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడారు. బోనాల పండుగ విశిష్టతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల పోతురాజుల విన్యాసాలు, నృత్యాలు, భవిష్యవాణి చెప్పే విధానం ఆహూతులను ఆకర్షించింది.

సేవకు దక్కిన పురస్కారం

పెద్దపల్లి, జూలై22: 2023 -24 లయన్స్టిక్ సంవత్సరంలో చేసిన సేవలకు గాను లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లిని అవార్డులు వరించాయి. కరీంనగర్‌లో జరిగిన అవార్డుల కార్యక్రమంలో లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జీ గవర్నర్ హనుమాండ్ల రాజిరెడ్డి అవార్డులు ప్రదానం చేశారు. జిల్లాలో ఫస్ట్ బెస్ట్ క్లబ్‌గా లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి సర్వీస్ ట్రోఫీని గెలుచుకుంది. క్లబ్ అధ్యక్షుడు సాదుల వెంకటేశ్వర్లు జిల్లాలో ఫస్ట్ బెస్ట్ ప్రెసిడెంట్‌గా అవార్డును అందుకున్నారు.మొత్తం 6 కేటగిరీలలో అవార్డులు వచ్చాయి. లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎన్‌వీ రావు, కోదండ రామ్, మోర భద్రేశం, టీవీ రావు, డాక్టర్ ఆర్ విజయ, వేణుమూర్తి, చిదుర సురేశ్, ప్రమోద్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కావేటి రాజగోపాల్‌తో పాటు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి సభ్యులు అవార్డులు పొందిన వారిని అభినందించారు.

రామగుండం లయన్స్ క్లబ్‌కు ..

కోల్‌సిటీ, జూలై 22: 2023-24 ఆర్థిక సంవత్సరంలో రామగుండం లయన్స్ క్లబ్ అందించిన సేవలకు సత్కారం దక్కింది. కరీంనగర్‌లో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ (320జీ) ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించిన క్లబ్ పీఎస్‌టీలకు అవార్డులు ప్రదానం చేశారు. రామగుండం లయన్స్ క్లబ్ బాధ్యులు తానిపర్తి విజయలక్ష్మి, కళావతి, మనీషా అగర్వాల్ బెస్ట్ పీఎస్‌టీ అవార్డు అందుకున్నారు. అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ మగువ సేవలకు కూడా ఉత్తమ పురస్కారం అందజేశారు. కాగా, అవార్డు అందుకున్న మాజీ పీఎస్‌టీలను లయన్స్ క్లబ్ ప్రతినిధులు, డిస్ట్రిక్ గవర్నర్ తదితరులు అభినందించారు.

లయన్స్ క్లబ్ చేయూత

రామగిరి, జూలై 22: బేగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధులు చేయూత అందించారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో దాదాపు 150 మంది విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం లూర్దు మేరి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తానిపర్తి విజయలక్ష్మి, కళావ